# ప్రేమ పుస్తకం

## 1

"పెళ్ళిపుస్తకం" అని ఒక నిర్మాత ఒకచిత్రం తీశాడు. ఆటైటిల్ చూడగానే నాకు ప్రేమపుస్తకం అనే చిన్న సైజు నవల రాయాలనిపించించి, దాన్ని నవలిక అంటారు- అసలు నవల అనే పేరు యెలావచ్చిందంటే బొకాక్కషియే అనే ఆయన కొన్ని కథలను రమ్యంగా కలిపి వ్రాసి దానిని నావెల్ అనెను, అందరూ పెద్దకథను నావెల్, నవల అనే వారు, దానికి లక్షణా తీర్పడి పర్‌ఫెక్ట్ అయింది, నవలలో వున్నన్ని విషయాలు నవలికలో వుండవు దేశపరిస్థితి, కాలము, ఆనాటి ఆచారాలు వర్ణనలా, మనిషితత్వం నవరసాలూ, అంతర్వాహినిలాగా దైవమూ. దుష్టశిక్షణా. సంఘంలోని కుళ్లూ మొదలైనవి నవలికలో వుండవు ఓమోస్తరు సంక్షిప్తలాగా. డైరీలాగా వుంటుంది డైలాగు లుంటాయి, హాస్యం వ్యంగ్యం వుంటాయి. విలన్ లాంటిమొగుడూ వాడే ప్రేమికుడు తాను అనుకూల నాయకుడినని లోకాన్ని నమ్మిస్తూ సొంతడబ్బా వినిపిస్తూవుంటాడు. శ్రీకృష్ణపరమాత్మ అంతటివాడు, భారతంలో మూడుసార్లు నవ్వాడట ఓపండితుడు చెప్త తానూ నవ్వాడు, అలానవ్వుతూ వుంటాడు హీరో

## 2

నవలిక పూర్తిచేశాను. కాని సాపు తీయలేదు. యెలెక్షన్ను కండక్ట్‌చేయాలి రమ్మని ఆర్డర్సువచ్చాయి ఆదరా బాదరా గుడ్డలు సూట్‌కేసులో సర్ది, యిల్లు కనిపెట్టి వుండేందుకు,

ముసలిమేనత్తను తెచ్చి, అధికారమిచ్చి వెళ్ళాను. ఆవిడకు కావాల్సిందే అధికారం, ధాష్టీకం చేస్తుంది, ఒమోస్తరు హిట్లరైట్ మొగుడుపోయాడు స్వంత సంతులేదు. టీచరుచేసి ఉద్యోగ విరమణ చేసింది. ఆవిడక్లాసు పిల్లలు యెనభైశాతం ష్యూర్‌గా పాసై పైక్లాసులోకి ప్రమోట్ అయ్యేవారు నా పిల్లల్ని మానేజ్ చేస్తుందని నమ్మకముంచి వెళ్లాను.

నేను వెళ్ళిన మరునాడే నా ఫ్రెండ్ విజయ వచ్చిందిట నాలుగురోజులుందామనే గుడ్డలు గూడా తెచ్చుకున్నది. కాని మేనత్త విజయను ఆనాటి సాయంకాలమే ప్రయాణం కట్టించాలని చూసిందిట. మేనత్త మొండి అయితే విజయ శతమొండి.

యెందుకల్లా నన్ను తరిమేయాలని చూస్తున్నావు? నేను విమల వచ్చేదాకా ఉండదలచాను. పనిచేసిపెడతాను వంట చేస్తాను కిరాణా తెస్తాను. కాళ్లు బలపే అల్లె అయితే వత్తుతాను. మెత్తపడపడకై. సరేనా ఇందులో యేది చేయలేకపోయినా తన్ని తగిలేయుత్తా! అని బొగ్గాలబడి చెప్పింది.

సరేచూద్దాం దీనిపని అనుకున్నది అత్తయ్య యెగాదిగా చూసింది, విజయసత్తా తెలిసినట్లు తలూపింది. సరే యీ పూట వంటనువ్వే చేయి. నాకు నడుము కాలూ నెప్పిపట్టాయి. మెహనొప్పులు, అని పురమాయించింది.

విజయ యెగిరిగంతేసింది బెడ్‌రూమ్‌లో సూట్‌కేసు వుంచింది. వంటింట్లోకి దౌడు తీసింది. కొంగుదోపింది కిచెన్ శుభ్రం చేసింది పాత్రలన్నీ కడిగితుడిచి గోడకున్న ఫ్రేములో అమర్చింది. కాఫీచేసి. కొసిని పకోడీలు వండి, అత్తకిచ్చి మంచినీళ్లు దగ్గరుంచింది. పిల్లలురాగానే పేట్లల్లో

వుంచి డైనింగ్‌టేబిల్ మీద ఉంచింది యేమేమి తాగుతారో అడిగి, వాళ్ళకొక్కవాల్సినవి కప్పుల్లో పోసి వారి ముందుంచింది

ఆవిధంగా ఆ నాడొచ్చిన విజయ ఆరాత్రికే అత్తయ్యకి దోస్త్ అయింది, అన్నం, కందిపచ్చడి, కూర, చారూ పిల్లలకి. అత్తయ్యకి మినపరొట్టె మజ్జిగా అరటి పండు అమర్చింది.

మరునాడు యిల్లంతా సర్ది, బూజు. దుమ్ముదులిపి, మట్టితుడిచి అన్నీ ఆర్డర్లోవుంచింది, షెల్ఫులో పుస్తకాలు సైజువారీగా సర్దుతున్నది, నోట్సుబుక్కులు విడిగా అరలో పెడుతుండగా. నా చిత్తు ప్రతికిందబడింది తీసి చూసింది టైటిల్ ప్రేమపుస్తకం అప్పటి కప్పుడే నిలబడి పదిపేజీలు చదివేసింది అత్తయ్య కేక వినబడింది చిత్తు ప్రతి దాచి వెళ్ళింది.

అలా మెట్లు దిగి వెళ్ళి కరివేపాకు కోసుకురా విజ్జీ! నేను మెట్లు దిగలేను. అన్నదత్తయ్య ఆపని అయింది.

ఇదుగో పచ్చి మిరప పప్పు అల్లం ఆవిసూరి తీసుకురా, వంకాయ కూరలో వేయాలి. అలా ఆర్డర్సు రిసీవ్‌చేసుకుని పని చేసి చూపింది విజయ.

మళ్లా యింటి పని చూస్తు మధ్యమధ్య చిత్తు ప్రతి చదువుతూ దాస్తు వచ్చింది. కేక వినబడగానే వెళ్తుంది. రాత్రికి వంటా. భోజనాలయాక పడుకుని నిద్రవచ్చే దాకా చదువుతుంచి

నెగెటివ్ హీరో లాగా ప్రవర్తించే ప్రేమికుడిని యెంజాయ్ చేయటం నేర్చుకున్నాను. మైనీజ్‌వన్ నేటికెట్. అన్ని ద్వారాలూ బంద్. సంఘాభీతి, పంతు మీద పీకర్, యెవరితో వేగాల్సివస్తుందోనని భయం. గృహజీవిత ఏమిటీ, ఒడిదుడుకులూ

గతుకునేలా అందరికీ వుండేలే. అన్ని రంగాలలోనూ జెలసీ, అణిచివుంచటం, మంచి పనికి అడ్డురావటం, పితూరీలు లేవదీయ టం. నేరాలు మోపటం తవ్వటం వీలుంటే కేసులోయిరికించ టం మామూలే. అన్యాయాన్నీ అవినీతినీ బైటపెట్టరాదు చట్టం వాడుకోరాదు. జీవితం ఏమీ పూలబాటగాదు. ముళ్లదోవే.

ఒకజర్మన్‌ఫాదర్ తన ఆత్మకథరాస్తూదానిలో యీవిధంగా వ్రాశాడు. నువ్వు గొంగా మంచిపనిచేస్తున్నావని అందరూ సహాయం చేయటానికి ముందుకి రారు వీలైనన్ని కొండరాళ్లు నీబాటకడ్డంగా దొర్లిస్తారు, అది సత్యం అనుకున్నాను.

ప్రేమకోసమై వలలోపడెనే పాపంపసివాడూ! అయ్యో పాపం పసివాడూ. అని పాతాళభైరవి అనే చిత్రంలోని పాట వింటున్నాను. అంటే అపసివాడికి జీవితంలో తగినంత ప్రేమ అందలేదని అనుకున్నను,

ప్రేమకోసమై నేనుగూడా వలలో పడ్డానేమోననిపించి నవ్వుకున్నాను. ప్రేమికుడు కోర్టింగ్‌లోనే హర్టింగ్ మొదలెట్టాడు గానీ, నేను పట్టించుకోలేదు. ప్రేమకోసమై అన్న పాట నిజ మైంది. ప్రేమ గుడ్డిదేగాదు చెవిటిది గుడాను.

ప్రేమికుడు తనదీ అని ప్రేమించుకోటానికి వోద్యపాత్తుమ పట్టాడు. ఆద్యపాత్తునునేనేనని వేరే చెప్పాలా? ప్రేమకలాంలో నాకుజన్మనిచ్చినామె కారక్టరు మంచిది కాకపోవటంవల్లే నాకు పెళ్లిసంబంధాలు రావటంలేదని అన్నాడు. చెవిటి దానిలాగా చూశాను.

నాసర్టిఫికేట్ చూస్తూ, అందులో కాండక్ట్ అనే చోట మా హెడ్‌మిస్ట్రెస్ గుడ్ అని వ్రాయటం గమనించక, నా డేట్ అఫ్ బర్త్ గమనించాడు ప్రేమికుడు. ఇహిహీ అని నవ్వుతూ! నీకు యీ డేటాఫ్‌బర్త్ ప్రకారం పదిహేనేళ్లే! అంటే మీనాన్న పోయిన తరవాత నాలుగేళ్లకి పుట్టావన్నమాట అని పేజీలు తిరగేస్తూ మార్కులూ చూశాడు. మార్కులు గిద్దెతోకొలిచివేశారా? అని మేళ్లావళ్లుబైట బెట్టాడు హార్ట్ అయినా గుడ్డి ప్రేమలో వడ్డామగదా వినన్టుండిపోయాను. కానిగుండెలో ముల్లు గుచ్చినట్టే అయింది.

కొన్ని రోజులు గడిచినై శెలవలు ముగియవస్తున్నాయి వంటింటో మాఅమ్మకి సాయపడుతూ, కూర తరుగుతూ అడిగాను.

యెందుకు నడవడి మంచిదిగాదని నిందపడ్డావూ?

మాఅమ్మ హిట్లర్‌లాగా కళ్లు పెద్దవిచేసి, గరిటతో కొట్టటాని కొచ్చింది. నేను లేచాను, అందలేదు.

అవ్వాడుగాదు మొద్దా? యిప్పుడుపోతా యెవడితోనో యెవడడ్డువస్తాడో రమ్మను. కష్టకాలంలో ఆదుకునేవాడు లేడుగానీ. అని ఆంజనేయ దండకంలాగా చదివింది యెవడే నీకు నా నడవడి చెప్పింది? చదవేస్తేవున్న మతి పోయిందనీ, ప్రతీచవటాయీ కూసిందల్లానమ్మి నన్ను నిగ్గదీస్తావా? నీచదువు చట్టుగానూ, అని గరిటవిసిరేసింది. నేను తప్పించుకున్నాను. నేలమీదకూలబడి యేడుపు లంకించింది.

కత్తిపీటమూలగా పెట్టి తరిగిన కూర ఆమెకెదురుగా వుంచి వెళ్ళిపోయినాను,

## 4

రైల్వే స్టేషన్ రైలుకోసం యెదురుచూస్తున్నాను, సీటు యిచ్చాము. ఇంటర్వ్యూకిరావాలి. అదిజరిగాక ఉపకార వేతనం యివ్వాలా వద్దా అని కమిటీవారు తేలుస్తారు. అని ఉత్తరం వచ్చింది, ప్రిన్సిపాల్ తెలిసిన వాడే. ప్రైవేట్ కాలేజి కొత్తగా అనుబంధకళాశాల డిగ్రీకాలేజి అనిపేరు బడింది.

యేవూరెళ్తున్నావు? అని ప్రేమికుడొచ్చి యెదురుగా నిలబడ్డాడు, నేను జవాబివ్వలేదు.

"యేదీ టికేట్ చూసిస్తా" అని మృదువైన అందమైన చేయి జాపాడు.

హేండ్‌బాగ్ తీసి, పర్స్‌లోని టిక్కెట్ తీసి అందించా.

మళ్లా అరటికెట్ కొన్నావు? ఇహిహి నీకు అరటికెట్టా? డిగ్రీకాలేజీలో దూరుతున్నావే. వుండు నీపని చెపుతా. అని పరుగెత్తుకెళ్లి నిముషంలో టికెట్టు మార్చి రెండుటికెట్లు కొని తెచ్చి నాకిచ్చాడు అంటేనాకు రెట్టింపు వయసన్నమాట. మేజర్నన్నమాట మైనర్‌గాదు. ముప్పైయేళ్లు దాటాయని అర్థం,

కేలిగాడిని ప్రేమిస్తున్నానేమోనని సందేహించాను. దేముడిని త్రికరణ శుద్ధిగా ప్రార్థిస్తే యెదురుగా ప్రత్యక్షమౌతాడట. ఈ ప్రేమికుడు ప్రార్థించబడకుండానే ప్రత్యక్షమౌతున్నాడే అనున్నాను.

యేటికెదురీదుతూ పాసుమార్కులతో పట్టబద్రురాలినై. దేవుడు కనికరించగా చిన్న జాబ్‌లో యిరుక్కున్నాను. ఊపిరి

రాదని పని మెట్టుదిగుతూన్నాను. ఊపిరితీసుకోనీయకుండా యెదురుగావచ్చాడు ప్రేమికుడు.

ఆటోలో పోదాం రా చాలా బ్రైనాపే తోటకూరకాడలాగా అయినావు నిజంగా సిన్సియర్‌గా పనిచేసి మెప్పించక్కరలేదు నీబాస్ నాఫ్రెండే, నేనే రికమెండ్ చేశాను. అందుకని త్వరగా నీకు సెలెక్స్ వచ్చింది. ఇంకా అప్లైచేసిన వారున్నారు. ఎమ్మె యెమ్మెస్సీ, యంకామ్. యంబీయే లున్నారు, నీ బియ్యే చూసివ్వలా జాబ్, అని నవ్వుతున్నాడు.

ఇదెక్కడి జిగురురా భగవంతుడా! అనుకుని పక్కకి తొలగి వెళ్లబోయినా. రెక్కబట్టుకుని లాక్కెళ్ళి ఆటోలోకి నెట్టాడు. హీరోచేయి మెత్తగా వేడిగా యెఱ్ఱగా ఉన్నది. ఆటో బయలుదేరింది. ఆటోగతుకుల నేలమీద యెగురుతూ పోతుంటే నా గుండెలదిరినై.

5

హీరో వాచికము బాగాలేదు. డైలాగులు వినలేకపోయినా సాక్ష్యాలు లేకుండానే, ఒప్పందాలూ, ప్రమాణాలు చేసుకోకుండానే, మాన్ అండ్ వైఫ్ అయినాం

ఇంటో మామ్మగుడ్లురిమి కొట్టినంత పనిచేసింది వంశానికి అప్రతిష్ఠతెచ్చావే అన్నది.

ఆబాడీగార్డే ఉద్యోగం వచ్చేట్టు చేసింది, చెప్పాడు ఇప్పుడేంపోయిందీ. బాడీగార్డు వస్తాడు. మీరిద్దరూ ముఖాముఖీ లడాయి వేసుకోండి. రోకలితో తలపగలగొట్టు ప్రమాదవశాత్తూ

పోయినాడని చెపుతాము ఆడాడీగార్డెలాగో, యెబార్షనిస్టుని కన్సల్ట్ చేద్దాం రమ్మని తొందరపెడుతున్నాడు, నేనే భ్రూణ హత్యకు వెరుస్తున్నాను. అంతేగాక విషమిస్తే జీతం తెచ్చి నీచేతులో పోసేకూతురుండదు, అని తురుపు ముక్కలు బల్ల మీద మాఅమ్మకెదురుగావుంచా.

కళ్లు పెద్దవిచేసి యెర్రగా చూసింది.

## 6

హీరో అయినాగదా అందరూ మెచ్చుతారనుకున్నాడు కాని స్వంతయిల్లు నరకమైంది. ఇద్దరువదినెలూ కాపురాని కొచ్చారు, వాగగొప్పింటి అమ్మాయిలు. ఇద్దరు భావమరుదు లొచ్చారు. ఒకడు కంప్యూటర్ సైన్సెస్ చదివితే, రెండోవాడు యెలక్ట్రానిక్స్ కోర్సు పూర్తిచేసి ఆ డిగ్రీతో స్టేట్స్‌కి పోబోతు న్నాడు, ఇద్దరూ ఒడ్డూపొడుగూ, అందం, డబ్బూ స్టేటస్ ఉన్నవారు.

నీటిమీద నూనె తేలినట్టు సత్యం పైకి తేలింది. ఇంట్లో యెక్కువ శ్రమించేదీ, ఖర్చుచేసేదీ హీరోయే అయితేనేం, యెవరూ నోటీస్ చేయకపోగా వెటకారమో, వెక్కిరింతో, వని చెప్పటమో చేయసాగారు. రాత్రికి యింటికి వచ్చి, తలుపు తట్టినా కాలింగ్‌బెల్ నొక్కినా తలుపులువిడిబడవు, తల్లి వచ్చి విసుక్కుంటూ తలుపులు తీసి ముక్కుతూ మూలుగుతూ పోయి పడుకుంటుంది. చల్లారిన వంటకాలు మిగిలినవి తనేపెట్టుకు తినాల్సివస్తున్నది. తండ్రి సనాతనిష్టు, భాష్యం వింటూ ఉంటాడు.

ఇదేం ఖర్మ! ఇంతలోకు వైనానేం, నా ప్రియుని నన్ను ఆరాధిస్తుంది, దాని పరిస్థితీ బాగాలేదేమో. బైట పడదు. పిల్లల్ని నర్సరీకి పంపకతానే చదువు చెపుతున్నది. ఉద్యోగం రాక యింటిపనంతా చేస్తున్నది. అని స్వగతంలో అనుకున్నాడు. ఇఫ్ దేరీజ విల్ దేరీజవే అనుకున్నాడు హీరో.

నేర్పుగా రహస్యంగా బదలీచేయించుకున్నాడు. మంచి వోర్కుపట్టి వేచిచూచాడు. విమల తల్లీతక్కినవారూ తిరుపతి మొక్కుతీర్చుకు రావటానికి వెళ్లారు, విమల్ని పిల్లలిద్దర్ని రాత్రిపూట బండీయెక్కించి రైల్లో కూచోబెట్టి గప్‌చిప్‌గా తీసుకుపోయాడు ఇంటితాళం చెవి పక్కవారికిచ్చాడు.

పిల్లల్ని బెర్తుమీద పక్కవేసిపడుకోబెట్టి అనౌన్సుచేశాడు హీరో. విమలా!! నీక్కడా బదిలీచేయించాను అవూళ్లోనే జాబ్ చేస్తావు.

## 7

తన బుల్ బుల్‌మీద, "గృహమేగదా స్వర్గసీమా". అని పాడుకోవచ్చునుకున్నది విమల చీకట్లో ఇహిహీ అని నవ్వుకున్నది ఆదీ మిథ్య.

టూ బెడ్‌రూమ్ ఫ్లాట్‌వున్నారు. నిద్రలేచింది మొదలు కొనిపరుగే. జీవితంయంత్రంలాగా నడుస్తున్నది టిఫిన్ వంటా, నీళ్లూ, పాలూ, పిల్లల్ని నర్సరీకి పంపటం, జాబ్‌కి పరుగెత్తటం. ఇంటికొచ్చి పని చూసుకోటం

అప్పుడప్పుడు రోటీన్‌లాగా వున్న ప్రేమగూడా బోర్ కొట్టేది. పొలయులకనాటి కూటమి, బాగా, డెయిలీ కూటమి మహదానందాన్నివ్వదు.

హీరో దొంగచూపులూ, పక్కచూపులూ చూశాడు విమల చూసిందీగానీ పెద్దగా అనుమానించలేదు. పిల్లలు ప్రైజులు చూపి దేంటోగెలిచారో చెప్తుంటే వింటూ ఆనందిస్తున్నది.

విమలా? దసరా శెలవులోస్తున్నాయి. పిల్లల్ని తీసుకుని వోసారట్టావెళ్లి మీవాళ్లందర్నీ చూసిరావూ సూచించాడు.

వాటజ్‌ది ఐడియా? దొంగనవ్వు యేమి చేయబోసున్నడో! అనుక్నుది విమల.

వెళ్ళేప్పుడు రొక్కం పట్టుకెళ్లాలండీ హీరోగారూ! రొక్క మిచ్చుటకు నేముక్కంటి చెలిగాను మిరుముక్కంటి చెలిగా బోలు మీరేయివ్వాలి. మావాళ్ళు మిడిల్ క్లాస్ అందుకే మీకం దాను. అని నవ్వింది విమల.

నీ జీవితమంతా అప్పుడే అయిపోయిందా. అని ఆశ్చర్యం అభినయం పట్టాడు,

రెడీమెడ్ గుడ్డలు ప్రియమైనాయని, నేనేగుడ్డలు కొని పిల్లలకూ నాకు కుట్టుకున్నాను. కూలీ, దర్జీకి చెందకుండా సేవ్ చేశాను. రాజుమేకానో పెట్టె కావాలన్నాడు. విజ్జీ యెండచూడ లేకపోతున్నది. రంగుకళ్లద్దాలన్న కళ్లజోడు కొనిబెట్టాను కొత్తచెప్పులు, తలకుపెట్టుకునే ప్లాస్టిక్ ఆర్ట్‌పిస్ కావలన్నది. జుట్టుమొహం మీద పడుతున్నాదిట జుట్టు కత్తిరింపిస్తిరి. దసరా గ్రీటింగ్స్ కింద అవన్నీ కొనిచ్చాను మీరు వాళ్ళ ఆట

వస్తువులు, కొరకు బోర్డు యల్టిపి బోర్డు, వ్యామాస్టర్ దాని డిస్కస్ దానమిస్తిరి. పిల్లలు బాధపడ్డారు. అని నవ్వేమళ్లా అన్నది, పోనీ మీరు దానమివ్వలేదు, వాళ్లే వాళ్ళ పిల్లలవి కావాలని ఏడుస్తున్నారని పట్టు కెళ్లారందాము వాళ్లనియర్ అండ్ డియర్ కవక చనవు వున్నదిగనక తీసికెళ్లారు.

యెదో అయిపోయింది. రైలుఛార్జీలు పెట్టుకుంటా ప్రయాణం కావాలి. అని జవాబుకోసం చూడకుండా గూడ్లు తిప్పుకుంటూ వెళ్లాడు హీరో.

## 8

వుట్టింటివారితో యెలాగో కాలక్షేవం చేసింది విమల. చిన్న పిల్లలకు కొత్తదుస్తులూ ఆటవస్తువులూ కొనిచ్చింది. వంట సాయంచేసింది, నొవ్వనాడినా, దెప్పినాపూరుకున్నది.

బడితీస్తువారమ్మ, పోదాము అటెండెన్సు పోతుంది. అని పిల్లలు తొందర పెట్టారు విజయదశమి వెళ్ళిపోయింది హీరోరైలెక్కించేప్పుడు తిరిగిరావటానికి రైలు ఖర్చులు చేత బెట్టలేదు .దాచి తెచ్చి మనీ అయిపోయింది యెమీచేయలా అని ఆలోచించింది విమల సమయానికి కూతురు విజ్జీ వుంగరం బిగుతైందనీ, యినక దూరిందనీ తీసేయమనీ వచ్చింది, సబ్బురాసి మెల్లిగా వేలునొక్కుతు తీసేసింది విమల ఇంకవద్దు అనివిజ్జీ ఆడుకోటాని కెళ్లింది.

వదిన వెండిగిన్నెసొట్టలు పడిందని అమ్మేయటానికి. కోమటిదుకాణానికి వెళ్తుంటే విమలగూడా వెళ్లి వుంగరం వది లించుకుని డబ్బుతెచ్చుకున్నది. ప్రయాణమైనారు.

## 9

ఇంటికొచ్చేప్పటికి యిల్లు పాడుపెట్టిన యిల్లులాగా వున్నది విమల మొదట యిల్లంతా బూజులు దులుపుతూ టిఫిన్ వంటా కానిచ్చింది. పిల్లలు బడికి పరుగెత్తారు. ఇల్లుచిమ్మి తుడిచి మంచాలూ పక్కలూ శుభ్రంచేసి దుప్పట్లుమార్చింది. విమ్, రిన్ కలిపి పాత్రలు శుభ్రంచేసింది కొన్నిటిని యిసకతో రుద్ది తెల్లబడేసింది, కొన్ని పాత్రలు చిల్లులు పడ్డాయని గమనించింది. బాండీ చెవులు వూడాయి, కొన్నిటికి వాడినవాసవా మరకలూ అలాగేవున్నాయి గ్లాసులూ పళ్లెలూ బూడిదా విమ్ కలిపి తెల్లగా మెరుపు తెప్పించింది. స్నానంచేసి భోజనం కానిచ్చింది గాస్ అయిపోయింది. అటకయెక్కి సామాను వెలికి అట్టపెట్టెలో వున్న యెలక్ట్రిక్ స్టౌ తీసింది, తుడిచి, కొత్త వైర్ వెతికి తెచ్చిబిగించింది. అదివాడుతున్నది గీసర్ పని చేయటం లేదు చన్నీళ్లస్నానం పనిమనిషిలేదు యేమైందో.

మేకు కున్న తాళాలందుకుని గాడ్రెజ్ బీరువా తీసిచిందరవందరగావున్న వాటిని సర్దుతుంటే తనచీరలూ జాకెట్లూనలిగి, వాడినగుర్తులూ మరకలూ కంటబడినాయి వాడినవీ నలిగినవీ, తీసికెళ్ళింది యేరియల్ వాష్‌చేసి ఆరేసింది ఆరాకతెచ్చుకుని ఇస్త్రీచేసింది, ఇస్త్రీచేసే పెట్టె తుప్పువట్టింది, ఫర్నిచర్ శుభ్రం చేస్తుంటే పెన్సిల్ గీతలూ చాక్‌పీస్ గీతలూ కనిపించాయి. ఇలా ఒకవారం గడిచేప్పటికి, చుట్టాలొచ్చి స్వేచ్ఛగా విహరించి, తాను వచ్చేముందు రోజువెళ్ళిపోయారని తేల్చింది విమల. తెగినచెప్పులు, అరిగిపోయిన చెప్పులూ, మాసిన రిబ్బన్స్ అద్దాలకీ గోడలకీ బొట్లూ, నెయిల్ పెయింట్ అన్నీ

వారిల్లో డస్ట్‌బిన్లోపారేసి గోడలు అద్దాలు శుభ్రం చేసింది,

ఆనాడాదివారం, తన సిల్క్‌జాకెట్‌కి హుక్సుకుట్టుకుంటున్నది విమల. పిల్లలు హోమ్‌వర్క్ చేసుకుంటున్నారు. విమల పనిచేసే బాంక్‌లోనే పనిచేసే శ్రీలత వచ్చింది.

వచ్చావే విమలా! నువ్వు ఊళ్లోలేవని తెలియక వచ్చి వెళ్లాను. యెవరో బంధువులు దాదాపు పదిమంది, అంటున్నాది

కూచోసిరీ! డ్రింక్‌యివ్వనా! అని లేవబోయింది విమల,

శ్రీలత సోఫాలో కూచున్నది. చేతి సంచీకిందవుంచింది

ఇప్పుడే భోజనం కానిచ్చి వచ్చావిమలా. మా ఆయనా పిల్లలూ మాటనీకివెళ్ళారు. అదేదో చిన్నపిల్లాడికథ ది బేబీ యీజ్ అవుట్ అని పేరు.

అదా సిసిందీ్రి అని తెలుగులోతీశారు నువ్వు వెళ్ళలేదూ?

నాకు ఓపికలేదు పనితో పరిపోతున్నది. పైవాళ్లు గూడా వస్తే యింకాపని తగులుతుంది. నువ్వు చుట్టాలొస్తున్నారని తెలిసే వెళ్లావనుకున్నాను సుమా అలా అంటూ విమలలేనప్పుడున్న బంధువులచేష్టలు మాటలూ వర్ణించసాగింది శ్రీ.

విమల బెడ్‌రూమ్ వేపుచూస్తూ, నోటిమీద వేలుంచి, మెల్లిగా అన్నది, ష్! తలుపులు మూసిలేవు సిరీ! నీమాటలు తలుపు సందునుండి దూసుకుపోయి, యింటియజమానిని హర్ట్ చేస్తాయి, మరేదైనా ఆఫీసు సంగతులెత్తుదూ బాస్ రోమాన్సూ పనివాళ్ళ గర్వం అని వేలుతీసేసింది.

నేనేకల్పించి చెప్పటం లేదు ఇల్లు అద్దమల్లే వుంచుకొనే దానివా నేలంతా మురికిచేశారు, డోర్‌మాట్ వాడలేదేమో

విడిచినగుడ్డలు విసిరేసి వుండేవిస్తాండుకి తడిచీర వేలాడుతూ కంటబడేది. అదేం కల్చర్? అనినోటిమీద చెయ్యివేసుకుని నవ్వుతున్నది.

ష్! చెప్పానా, లే పోదాం టీ టిఫిన్ చేసుకుందాము అన్నీ బాగు చేయటమైంది. అనిలేచింది విమల.

## 10

పదమూడోరోజున పనిమనిషి ఆదిలక్ష్మి పొద్దున్నే వచ్చి పని అందుకున్నది ఇల్లుచిమ్ముతూ అన్నాది నేనె చేయలేక పోయినా నమ్మగారూ రెండుపూటలా విడిచిన గుడ్డలుగాక దుప్పట్లుగూడా పుతకమన్నారు చెప్పకుండా యిల్లు చిమ్మ టానికి వెళ్ళవేమని కసిరారు బెల్లంవేసి గోరువెచ్చని కాఫీ యిచ్చారు. అన్నంవేయనేలేదు అన్నీ పడ్డటమే, పాల గిన్నెమాడి పాలుకాటు పోయేవి ఇటికరాయితో గోకిగోకి రెక్కలు పడ్డాయి. నీళ్లుపోసి పొయ్యిమీదుంచి అట్లకాడతో గోకి గిన్నె నేయండి తోమలెను అన్నా మల్లెపూలల్లె గిన్నెలన్నీ తోమి బోర్లించినా పంకబెట్టారు తొమ్మిదింటికెల్లిపోయేదాకా గిన్నెలేస్తూనేవుంటారు. తోమిబోర్లిస్తూనేవుండాల. పెనం, బూర్లె మూకుడూ గూడా తెల్లగా తోమాలట నడ్డిబిగుసుకు పోయి, లేవలేక రావటంలేదు, మందులుమింగాను డాక్టరమ్మను యెరకి దీపం పెట్టింది సెప్పితగ్గేందుకు తైలమూ వాడాను, నడుంవం కరపోయిందన్నది డాక్టరమ్మ యెలాగో లేవగలిగాను. నయం చేసిందని డబ్బుపోయిచ్చుకున్నాను యేంపనిమీదెళ్లినారు మీరు అని పమిటతో మొహం తుడుచుకున్నది.

దసరా శెలవలు మీవాళ్ళతోగడిపిరా అని పంపారు బాబు. పనేంలేదు. అన్నది విమల తలుపులుమూస్తున్నది.

నాకు కాఫీలో బెల్లం అలవాటులేదంటే, పంచాదార అయి పోయింది. మేము బ్లాకులో కొనము, మీ అమ్మగారెక్కడ దాంచిదో యెక్కడా కనబడలేదు అంటూ ఖాళీడబ్బా నామీదికి విసిరేశారు. అని నిలబడింది. ఇవాళ్టికి పనిచాల్లె అదిలక్ష్మీ. ఇంటికిపోయి రెస్టుతీసుకో ఇంటిదగ్గర చిన్నపిల్లలుగూడాను. బాబుకి వినపడుతుంది. అని పంపేసింది విమల.

## 11

యెలక్ట్రిల్ స్టౌమీదా, బొగ్గుల కుంపటి మీదా వంట చేస్తున్నదని గమనించాడు హీరో,

ఇవివాడుతున్నా వెందుకూ, సిలిండర్‌రాలేదూ అని దీర్ఘం తీశాడు నిలబడి.

అసలు గాస్‌స్టౌవ్వే పనిచేయటల లేదండి నేనువచ్చిన రోజునేగాస్ అయిపోయింది. నాదగ్గర డబ్బు లేదు. నేనుగాస్ యేజంటుకి ఫోన్‌చేయలేదు మీరు స్నానానికి నీళ్లుగూడాదాని మీదేకాచినట్టున్నారు వంటచేసేప్పుడు నీళ్లూ నూనే చిందితే బర్నర్ చెడిపోతుంది వడియాలు వేయిస్తూ అన్నది విమల.

నెలా పదిహేను రోజులు వచ్చేదే సిలిండర్, ఇప్పుడు దాని వెలనూటయాభై. సిలిండర్ తెచ్చినవాడికి నాలుగు.

యేమో నేవాడలేదు వూళ్లోలేను.

యేమిటంటావూ? మావాళ్లొచ్చారని యెత్తిపొడుస్తున్నావా నీకోలీగ్ వెకవెకలు విన్నాలె, పనిమనిషి నేరాలు. మావాళ్ళకు బదిలీ అయి, అర్జంటుగాయిల్లు దొరక్కవచ్చారు. సత్రంలో వుండేవారే నేనేపిలుచుకొచ్చి వుండమన్నా గీసర్ ఆన్ చేసి మరిచిపోయినారు, వైర్ కాలినట్టుంది, సౌకర్యంగా ఉన్న ఇల్లు వెతికి చూపించగానే వెళ్లిపోయినారు, గీసర్ వాడటం తెలియదుట అందుకని స్టౌ మీదే కాచుకున్నారు. నువ్వురానే వచ్చావు స్టౌ బాగు చేసే వాడిని పంపిస్తాలే. నువ్వు ఆటోలో వెళ్ళి సిలిండర్ తెచ్చుకో నాకు టైమ్‌లేదు. స్టౌ బాగుచేసిన వాడికి ఇరవై యివ్వాలి భోజనం పెట్టేయి. అని భోజనం చేసి వెళ్ళిపోయాడు.

నీయింటికింక యెవరూరారు అని గొణుగుతూ వెళ్లాడు ప్రేమికుడు,

ఇంకానయం స్కూటర్ మీద వెళ్ళి తెచ్చుకోమనలేదు. అని నవ్వుకున్నది విమల యెదురుచూసిందిగానీ బాగుచేసే వాడు రానేలేదు.

జీతమందగానే కొత్తస్టౌ కొనుక్కున్నది. యెజెంటే సిలండరు గూడా తెచ్చి అమర్చాడు స్పేర్ సిలిండర్ తీసికెళ్లాడు,

పిల్లలు సంతోషించారు-

అమ్మా! కొత్తస్టౌబాగున్నది, వాళ్లువచ్చి వెళ్ళకపోతే నువ్వింకా పాతస్టౌవ్వే వాడేదానివి అన్నాడు కొడుకు రాజు.

పాయసంవండి, జంతికలు చేసి, బ్రెడ్‌స్లైసెస్‌తో బోండాచేసి పిల్లలకు పెట్టింది విమల,

## 12

కళ్లు తెరిచిన విమల, తాను సునీతా నర్సింగ్‌హోమ్‌లో వున్నానని తెలుసుకున్నది, నర్స్ చెప్పింది. బెడ్‌మీదలేచి కూచున్నది విమల.

"లేవరాదు. పడుకోవాలి" అని పడుకోబెట్టింది నర్స్

"బాగా నేవున్నాగా" అన్నది విమల.

"బాగాలేదు. మీకు యెబార్షన్ జరిగింది."

ఓహో! అన్నది విమల నర్స్ వెళ్ళిపోయింది. వెళ్లిపోయిందిగదా అని లేచికూచున్నది, విమల. చెంపవచెయ్యి పెట్టుకున్నది. కూచోలేకపోయింది. కళ్లుతిరిగివై, పడుకున్నది

డాక్టర్ సునీతా యం. డి. డి జివొ, స్త్రీలవ్యాధుల స్పెషలిస్ట్ స్టేట్స్ నించివచ్చి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ పెట్టుకున్నది ఊళ్లోకెళ్లి రెండుకేసులు చూసి వచ్చింది. మనిషి అందంగా వుంటుంది. స్నేహశీలి. నవ్వుతూ మాట్లాడుతుంది, సింపతీ చూపుతుంది. బెడ్‌మీదకూచిని విమల తలమీద రాచింది. విమల కళ్ళు తెరిచింది.

యేలావున్నది. ఒకలిగావున్నదా కాఫీగాని పాలుగాని తాగాలని వున్నదా? నేను తెలుసా!"

విమల ఓపికలేని నవ్వునవ్వింది. తెలుసు మాయింటికి రెండసార్లు వచ్చారు. భోజనం చేశారు నేనింటిపోవచ్చా? పిల్లలు నాకోసం చూస్తారు.

సారీ మీ హీరోవూళ్లోలేరు వాళ్ల ఫాదర్ డెత్‌బెడ్ మీదుండి కలవరిస్తున్నారని ఫోన్‌కాల్ వచ్చిందట. అర్జంట్‌గా ప్లేన్‌లో వెళ్ళారు, మీపిల్లలు మాయింట్లోనేవున్నారు మాఅమ్మకి కంపెనీ యిస్తున్నారు యెంటర్‌టెయిన్‌చేస్తున్నాను, మేనర్సున్నాయి డిసెన్సీవున్నది. అన్నది పూరటగా.

"చాలా థాంక్స్ డాక్టర్! నేను జబ్బు పడలేదే,"

ఐసీ! విమలా! బాధ పడకండి. ఇద్దరం మోసపోయినాం మీకు కాన్పుబాగాయెడమై ప్రెగ్నెన్సీ వచ్చిందన్నారు మీ హీరో చివరిఅబ్బాయికి పదేళ్లు వెళ్లాయిట. మీకుబ్లీడింగ్ అవుతున్నదట చెప్పి అని కంప్లెయింట్ చేస్తారన్నారు, మీకు కనే వయసుదాటిందనీ. యాభై దగ్గరపడిందనీ నవ్వారు. ఇంకా కంటూ కూచుంటే తనకు అవమాన మన్నారు. కూతురుకి పెళ్ళీడొచ్చేసిందట. అంతేకాకమీరు చాలాబలహీనంగా వుండి, రక్తలేనివల్ల బాధపడుతున్నారన్నారు. మీహీరో నా నర్సింగ్ హోమ్‌కి మంచి కేసులు ఆదాయ మిచ్చేవి పంపుతూ వుంటారు. అందుకని మీసంగతి నేచూస్తానని ప్రామిస్‌చేశాను. మెడిసిన్ బాగా యెడ్వాన్స్ కావటమేకాక, న్యూయెక్విప్‌మెంట్సు వచ్చాయి అని చెప్పాను. నిరపాయకరంగా పనికానిస్తాయి అన్నాను. ఇన్‌జెక్షన్ యిస్తేలేబర్ మొదలౌతుంది. నేనుదగ్గరే వుంటాను. భయంలేదన్నాను అని ఆగింది ఓసారి తలపట్టుకున్నది. లేచివెళ్ళి వక్కనేవున్న కుర్చీలోకూచున్నది అందంగావుంటమేగాక. చక్కగా మేకప్ చేసుకుని మంచిచీర కట్టినడాక్టర్నే చూసింది విమల. అవన్నీయెలానవ్వారు డాక్టర్

వన్నెలా తెచ్చారిక్కడికి నేనేవచ్చినట్టు గుర్తురావటం లేదే అనడిగింది.

అది ట్యూమరనీ అందుకని రక్తంయెక్కువగా పోతున్నాదని మరోస్పెషలిస్టు సర్టిఫై చేసింది. అదీ చూపారు పూర్ విమలా! రెండుమహానగరాయి అనే నవలచదవలేదూ? పిక్చర్ గూడా తీశారే! చదువుకున్నదానివేనే న్యాయవాది సిడ్నీకార్టన్ యెవర్మాండీ అన్నె ఖైదీని తనపోలికలున్నవాడిని తప్పించాడు బైటికి పంపాడు గిలొటిన్ శిక్షనుంచి అని నవ్వుతున్నది డాక్టర్.

"ఆ ఆ చదివాను. కాని నాకేమీ వాసనతగలలేదే?"

దానికీ మోడరన్ మెడిసిన్ వచ్చింది.

సరే థాంక్స్ డాక్టర్! యెంతవరకూ హెల్త్‌కంప్లెయింట్స్ బుజువైనాయని తెలుసుకోవాలని వున్నది."

రక్తవేమీ బిపి పడిపోవటం వరకూ నిజమే విమలా ట్యూమర్ గాదు. పాపే అందమైన ఫిమేల్‌ఛైయిల్డ్, యూ ఆర్ కారీయింగ్, బ్లీడింగ్ చాలా కొద్ది డేంజర్లేదు. కాల్షియం ఐరన్ టానిక్‌వాడగానే కట్టుకుంటుంది. అని విచారంగా అన్నది డాక్టరు,

విచారమెందుకు డాక్టర్! అన్నీమనమంచికే అనుకుందాము, ఆపాపపుట్టి పెద్దదైతే మరో హీరోతో మరోభారత నారీ మణిలాగా వేగాల్సిరావచ్చు. అదితప్పిపోయింది. కళ్లు తడి అవుతుంటే కంట్రోల్ చేసుకున్నది విమల

హీరో అని పేరెందుకు బడ్డారూ? అపలు పేరేమిటి? అని కుతూహలంతో అడిగింది డాక్టర్.

విమల ఆమెవంకే చూసింది. అసలు పేరు నందకుమార్ జిత్తులు ఉపయోగిస్తూ జయించు కొస్తుంటే, హీరో అని నిక్‌నేము వచ్చింది. నేనేప్పుడెళ్ళచ్చు.

నేనెదింపుతా విమలా! ఈఒక్కరోజూ చాలు. రేపురాత్రికి దింపుతా. లేచి తిరగరాదు. కలకబాలి లియల్ బ్లీడింగ్ మొదలౌతుంది, ఐ యెడ్మైర్ యు హీరోతో గెటాస్ అవుతున్నా వంటే హీరోయిన్‌వే, నేనలా వేగలేక మంచి వాడందుతాడేమో నచే ఆశతో, యిప్పటి ఆరుసార్లు హీరోలని మార్చాను. నథింగ్ న్యూ! గతకాలము మేలు అన్నట్టు మొదటి హీరోనే అంటిపెట్టుకుని వుంటేనే బావుండేదేమో ననిపిస్తుంది, ఆపాపను పుట్టనిచ్చి నాకిచ్చినా బావుండేది విమలా, బ్యూటిపుల్ బేబీ. మంచి రంగు. అన్నీ యేర్పడ్డాయి, హాపీహొంగల్ విమలా రేపుతీసి కెళ్తా, అనిలేచింది డాక్టర్. నేను అలాగే అనుకుంటాను డాక్టర్ సింగల్‌గా వుంటేనే బాగుండిపోయేది యెదో ఆకర్షణకు లొంగి పోయేను. అని కళ్లుమూసుకున్నది విమల.

## 13

హీరోకి పనిలేనప్పుడల్లా తన మెదడు పదును కోల్పోయి మొద్దుబారినట్టు వుంటుంది. దానికి మళ్లా పదును పెడతాడు. అదోకవినోదమిస్తుందతనికి తండ్రి కోలుకుని లేచి తిరిగాడు ఆనందం కలిగింది, కాని వుత్సాహమేదీ?

విమలా! అని పిలుస్తూ వచారుచేస్తూ యిరిటెట్ చేయ టంలో పరిశోధన చేసి డాక్టరేట్ సంపాయించి హీరో నవ్వుతూ అన్నాడు.

మాఅమ్మ నాన్నా, నువ్వూ నీపిల్లలూ ఆయింట్లోతిరిగి తేనే చాలని ఆశిస్తున్నారు నీపిల్లలు బుద్ధిమంతులు రత్నా లల్లే, పిన్న వయసులోనే పెద్దచదువులు చదివారు అని ముచ్చటగా అంటాడు మానాన్న మీరెళ్లి అక్కడుంటే అక్కడి పిల్లలు, నీళ్ళుబాగా చదువుకున్నారే! మనం గూడా పెద్ద చదువులు చదవాలి, అనుకుని శ్రద్ధగా చదువుకుంటారు, వాళ్ళకి చదువే అబ్బటంలేదు, పుస్తకాలేముట్టుకోరు ట్యూషన్‌కి డబ్బుకట్టినా వెళ్ళరు పాయిగడ్డల్లాగా కూచునిపోచి కొలుకబుర్లే సుకుంటారు, బీడీలు తాగటం అలవాటయింది, యెవరో నేర్పా రు. వూరెంబడి తిరిగిలేటుగా వస్తున్నాడు. మాఅమ్మ చేయ లేక పోతున్నది.

వారపత్రిక చదువుతూ పేముకూర్చిలో వాలితున్న హీరోయిన్ విమల, "వాటిజ్‌ది ఐడియా". అని నవ్వుకున్నది,

"నువ్వు హీరోయిన్‌వి'. అని డాక్టరమ్మ అన్నది.

విమల పత్రిక మొహాని కడ్డతీయకుండానే అన్నది.

పొద్దూకుతున్నది. దీపాలు వెలగలేదు.

అక్కడున్న పిల్లలతోబాటు, మేనత్త పిల్లలూ, పిం తండ్రిపిల్లలూ, పింతల్లి పిల్లలూ, చిన్నమ్మమ్మపిల్లలూ గూడా అదే గృహంలోవుండి, పెద్దయి, చిన్న చదువులతోనే తృప్తిపడి, పెద్దచదువు కాశపడక, ఉద్యోగాలో చేరుతూనే

వెళ్లాడి, గృహస్థులైనారు. వాళ్లనిగమనించరా మనమూపెళ్లాడు దామనుకోరా? మీ పోలికేమో అదే సైకాలజీయేమో హీరోలు కావాలనుకుంటున్నారేమో, యెవరైనా బంధువులు రాగోరు తున్నారా. ఇల్లుకావాలా. నేను, మీరు కట్టించిన ఔట్‌హౌసులో వుంటాను. పిల్లలు యింట్లోలేరు మీరు వెళ్ళి వారిని ఆహ్వానించి తోడ్కొని తెచ్చుకోండి. మీవాళ్లు వాళ్ల అవసరం తీరగానే వెళ్లి పోతారు. మళ్లానేను ఔట్‌హౌస్ నించివచ్చి యీ యింట్లో తిరుగుతా ఫ్యూడల్ వత్రిభూ! దానికి టక్కరిమాటలెందుకూ. కూడా మితో మీయింటికివస్తానంటేనే, నలుగురూ నవ్వరా? యిదేనా నువ్వు తెచ్చుకున్న గుమాస్తా? అంటే నువే బాధపడ తావు అయ్యోనేనెంత వికారం మనిషినో డబ్బూలేదునాకు అని యేడుస్తావు, నేను హీరోనుగనక మంచితనమే చూపాలని తెచ్చుకున్నాను. అన్నారులార్డ్! అన్నది నవ్వుతూ.

హీరో మొహం యెర్రబడింది, వచార్లు ఆపేసి యెదురుగా నిలబడ్డాడు.

నీకూ అసహనం, అనుమానం, అవివేకం, తొందరపాటూ యేర్పడ్డాయి విమలా! కంట్రోల్ చేసుకో.

అందుకే మీరేపోయి అందర్నీ బాగుచేసి, ఆనందపరిచి రండి, అలా వీలుకాక శలవులేకపోతే, ఓమంచిఫ్లాట్ తీసుకుని అందులోవుండండి. రాగోరినవారు స్వేచ్ఛగారావచ్చు- మీ వూళ్లో విడ్డూరంగా చెప్పుకుంటారుట. అన్నదమ్ములూ, అప్ప చెల్లెళ్లూ పోట్లాడు కోరేం? విడిపోరేం కృతయుగలనాటివాళ్ల లాగావున్నారే. అని నవ్వింది.

లైట్లు వెలిగాయి. హీరో ఫ్రెండ్సు రావటం చూసి యింట్లోకి పోయాడు విమల మరోవేపుగా యింట్లోకెళ్ళింది.

అలా ఆభారతనారీ ఆ హీరో వార్ధక్యంలోకి నడిచారు

హీరో ఎక్స్ట్రా తారలాగా అయినానే గ్లామర్ పోయిందే అని బాధ పడతాడు, అయినా యిగో ప్రోత్సహించగా విమలని నొప్పించి, అదంతా హ్యూమరనీ, ప్రేమఅనీ నవ్వుతూవుంటాడు.

శ్రీరాముడు సీతాపరిత్యాగం చేసివంపి, తన తమ్ముడు లక్ష్మణుని ద్వారా తన తత్త్వం సీతకు చెప్పించాడట,

సీతా! నేను నిన్ను అనుమానించలేదు. నువ్వంటే నాకెంతో ప్రేమ ఇప్పటికీ నిన్నారాధిస్తూనే వున్నాను ప్రజలను మెప్పించి, ఆదర్శపురుషుడను కావాలని, నిన్ను వంపివేశాను. నువ్వ నన్ను నమ్మాలి,

నాలుగోనాటి సాయంత్రం విమల వచ్చేసింది విజయ సంతోషంగా తానెలాగడిపిందీ చెప్పింది.

నీ ప్రేమ పుస్తకం చిత్తుప్రతి చదివాను విమలా! మనిషిని పట్టుకుని చదివించింది నవలిక చాలాబావుంది.

మరునాడు సాయంత్రం విజయ వెళ్ళిపోయింది.

/•/•/